# 6

# పునరుద్ధరణోద్యమ కాలంలోని ఆరాధనలో వాద్యము

పునరుద్ధరణ ఉద్యమములో వచ్చిన సంఘములలోనికి కూడ వాద్యసంగీతములు ప్రవేశించెను. అమెరికా అంతర్యుద్ధమునకు (1861–65) ముందు వాద్యములను ఉపయోగించుచున్న స్థానిక సంఘములను గూర్చి తెలియదు. ఒహామ్, సిన్సనాటిలో వున్న ఆరవ వీధిలోని సంఘము (The Sixth Street congregation in Cincinnati, Ohio) వాద్య సంగీతమును ఉపయోగించెను.[1] 1859లో, ఎల్. ఎల్. పిన్‌కెర్‌టాన్ యొక్క ప్రభావము క్రింద, కెంటకీ, మిడ్‌వేలో వున్న సంఘములోనికి, కొంతమంది సభ్యులు వ్యతిరేఖించుచున్నప్పటికిని మెలోడియన్ హార్మోనియం పెట్టెవంటిది (melodeon)ను తీసుకొని వచ్చెను. అలెగ్జాండర్ క్యాంప్‌బెల్, 1851లో ఈలాగు చెప్పెను, "ఆత్మీయమైన మనస్సుగల క్రైస్తవులందరికి అది వాద్యసహకారములు ఆవు మెడలోని గంటవలె నున్నవి."[2]

అంతర యుద్ధము తరువాత, జె. డబ్ల్యూ. మెక్‌గార్వే (1829–1912) జరుగుచున్న మార్పుపై వ్యాఖ్యానించెను. అంతకు ముందు, ఏ సువార్తికుడు వాద్యముల వాడకమును గూర్చి వాదించలేదు, కానీ మెక్‌గార్వే కొంతమంది దానియొక్క ఆవశ్యకతను సమర్ధించుటను చూచెను. మెక్‌గార్వే వారికి బదులుగా, వాద్యముల కొరకై లేఖనములలో ఎటువంటి అధికారము లేదని నొక్కి చెప్పెను.[3]

మోజెస్. ఇ. లార్డు (1818–80), "ఏర్పాటు చేయబడిన దేవుని యొక్క ఆరాధనలోనికి క్రొత్త వాటిని ప్రవేశపెట్టు మానవుని యొక్క అధికారము" అని నియమమును ప్రమాదకరమైనదిగా గుర్తించెను.[4]

రాబర్ట్ రిచర్డ్‌సన్ (1806–76), అమెరికా మెడికల్ వైద్యుడు మరియు మత నాయకుడు, వాద్యము కేవలము ఒక సహకారమైయున్నది అను వాదనకు వ్యతిరేకముగా స్పందించెను. ఆయన ఈలాగు చెప్పెను, "క్రొత్త నిబంధనలో ఎక్కడైనను చెప్పబడియున్నట్లయితే క్రైస్తవులు వాద్యములను ఉపయోగించవచ్చును, అయితే ఇప్పుడు ఇది సహకారము కొరకు అను ప్రశ్నగానాయెను, ఎటువంటి వాద్యము ఉపయోగించబడవలెను."[5]

సంఘములో, సంఘమునకు వెలుపల భేదములు పుట్టెను మరియు వాద్యములు ప్రవేశపెట్టుటపై తీవ్ర వ్యతిరేకత పెరిగెను, వాద్యములను ఉపయోగించుటను సమర్ధించువారు అల్ప సంఖ్యాకులైరి లేదా అధిక సంఖ్యాకులైరి. అనేక సందర్భములలో ఆరాధనలో వాద్య సంగీతమును ఉపయోగించుటను తిరస్కరించువారు సంఘము నుండి సభ్యత్వమును వెనుకకు తీసుకొనిరి.

వాద్యమును గూర్చి మొట్టమొదటి పెద్ద సమర్ధన ఒ. ఇ. పెయినేతో చర్చిలో ఎఫెసీయులకు 5:19నందు సాలో అను గ్రీకు పదము తీగలను మీటుటను తెలియజేయుచున్నదని అతడు చెప్పుటతో వచ్చెను.[6] ఈ వాదము, ఆంగ్ల అనువాదములు "సంగీతము" లేదా

"మదుర గానము" (making music or making melody) అని చేసి వాద్యమును అనుమతించుటతో, ఇప్పటికిని చేయబడుచుండెను. ఈ వాదమును వ్యతిరేకించువారు, దీని యొక్క అర్థము ఇదియైయున్నట్లయితే, వాద్యమును వాయించుట అవసరమైయున్నదని, ఎల్లప్పుడు తెలియజేయుచుండిరి. అట్టి పదజాలము, ఒక గుంపు ఎంపిక చేసుకొన్నట్లుగా, ఉపయోగించవలెనా లేదా ఉపయోగించకూడదా అనునది ఎవరి ఇష్టము వారిది కాదు. వాద్యమును వ్యతిరేకించు వారు ఈలాగు కూడ నొక్కి చెప్పిరి, ఆ పదజాలము యొక్క అర్థము తీగలను మీటుటైయున్నట్లయితే, ఆ వచనము అటువంటి సాధనమును పేర్కొనును. మానవ హృదయము హుగో మెక్కార్డు క్రొత్త నిబంధన యొక్క తన అనువాదముతో, ఈ పదజాలము నిచ్చెను: "హృదయపు తీగెలను మీటుట."

సమర్థించు మరొక వాదము ఈలాగు వాదించెను. పదహారు కీర్తనలలో వాద్యములు ప్రస్తావించబడియుంటుండగా, అవి దేవునికి తిరస్కారము కాదు. దీనితో జతచేయుచు, పరలోకము నందు వాద్యముల ఉపయోగము దృశ్యరూపముగా ప్రకటన గ్రంథములో తెలియజేయుచున్నది. చివరకు వచ్చిన నిర్ణయము, దేవుడు వాటిని తప్పక అంగీకరించవలెను. వాద్యములను ఉపయోగించు సంఘములు కీర్తనలలో పేర్కొన్న అనేక సంగతులను స్వీకరించలేదు, మరియు అదే విధముగా ప్రకటన గ్రంథమునకు సంబంధించి కూడ ఇదే వాస్తవమైయున్నది.

మొట్టమొదటి నుండి, గాత్ర సంగీతమును ఆలపించు సంఘములు ఆరాధనలో వాద్య పరికరములను ఉపయోగించుటను బైబిలు పరమైన అధికారము అను సరిహద్దు గోడకు రంధ్రముగా చూచిరి. టాల్బర్టు ఫానింగ్ (1810–74), 1856లో ఈలాగు వ్రాసెను, "మేము ఆర్గాను మరియు వాయిలిన్ ఆరాధనను ఆలోచించితిమి, మరియు మన దేశము యొక్క ఆధునికమైన క్వయిర్ బృందము కూడ పవిత్రమైయున్న వన్నియు అపహాస్యమైయున్నవి."[7]

ఐజక్ ఎర్రెట్ 1861లో, ఈలాగు చెప్పెను, "ఈ (సంస్కరణ) ఉద్యమము యొక్క అద్భుతమైన జ్ఞానము, ఇంతకు ముందటి సంస్కరణల వంటిదే, ఇది బృంద గానము (క్వయిర్) మరియు వాద్య సంగీతమునకు గానీ అనుకూలమైనది కాదు."[8] 1864లో జె. డబ్ల్యూ. మెక్గార్వే ఈలాగు వ్రాసెను,

> ప్రస్తుత సంస్కరణ ఉద్యమము యొక్క తొలి సంవత్సరములలో మన బహిరంగ ఆరాధన నుండి వాద్య సంగీతము యొక్క తిరస్కరణ యందు పూర్తి ఏకత్వము కలదు. అది లేఖనానుసారము కాదని, క్రైస్తవ వ్యవస్థలకు వ్యతిరేకమైయున్నదని, మరియు అక్రమమునకు ఆధారమైయున్నదని ప్రకటించబడెను.[9]

మెక్గార్వే, పాత నిబంధన క్రింద ఏవైతే అంగీకారము లైయున్నవో అవి క్రొత్త నిబంధన క్రింద తప్పైయున్నవి అని నొక్కి చెప్పెను. జంతుబలులు, రక్తమును చిలకరించుట, ధూపమువేయుట మరియు సాక్ష్యపు గుడారము/దేవాలయమునందు నిరంతరము వెలుగుయందు దీపము వుండుట మొదలగు ఉదాహరణలను ఇచ్చెను. ఇతర ఉదాహరణలు వివిధ కాలములును పాటించుట మరియు వస్త్రములను ఉపయోగించుట అనునవైయున్నవి. అదే విధముగా ఆయన, భూమిపై ఏవైతే తప్పైయున్నవో పరలోకము నందు అవి దేవదూతలకు మరియు పరిశుద్ధులకు అనుగ్రహించబడవచ్చునని కూడ నొక్కి చెప్పెను. ఈయన, బంగారు వీణెలను

అక్షరార్థముగా తీసుకొనుటను మరియు దానిని క్రొత్త నిబంధన బోధకు అంగీకారమైనదిగా చేయుటను సందేహపడెను. మెక్‌గార్వే, దేవునికి అంగీకారమైన క్రొత్త నిబంధనలో ఆమోధించబడని ఒక్క అంశమునైనను చూపించుమని తన పాఠకులను చాలెంజ్ చేసెను.[10] గత 140 సంవత్సరముల చర్చలో ఎంత కొద్ది ప్రగతి సాధించబడినదో అని ఆశ్చర్యమైయున్నది. నేడు ఏమైతే చెప్పబడుచున్నదో అది ప్రారంభము నందు చెప్పబడినదైయున్నది.

1939లో, ఎచ్. లియోబోల్సు, "రెకాన్" జాన్‌స్మిత్ యొక్క మనుమడు, ఇండియన్, ఇండియన్ పోలిస్ నందు జరిగిన క్రైస్తవ సంఘము యొక్క ఐక్యతా సభకు ప్రసంగించుటకు క్లాడ్ ఇ. విట్టేచే ఆహ్వానించబడెను. బోల్సు, మిషనరీ సంస్థ, వాద్య సంగీతము గూర్చి, మరియు సంఘము ఒక మతశాఖగా నుండు ఆలోచనను గూర్చి మాట్లాడెను. ఆ ప్రసంగములు *గాస్పెల్ అడ్వకేట్ మరియు క్రిస్టియన్ స్టాండార్డులోను* ప్రచురించబడెను.

బోల్సు స్పష్టముగా మరియు సూటిగా చెప్పెను. అతడు వాద్య సంగీతముపై వచ్చిన విభేదముల పర్యవసానమును పరిశోధన చేసెను. వాద్యములను ప్రవేశపెట్టిన వారు స్వేచ్ఛ మరియు నియంత్రణను గూర్చిన సంగతైయున్నదని పరిగణించిరి. మరితర వాదములు కేవలము అట్టి వాడకమును ప్రశ్నించినప్పుడు మాత్రమే పుట్టుకొని వచ్చెను.

"క్రైస్తవ స్వాతంత్ర్యము" ఒకడు ఆరాధనలో ఏమైతే కావలయుననుకొనుచున్నాడో ఇతరుల నుండి వ్యతిరేకత లేకుండ కలిగియుండుటైయున్నదను అర్థము చేసుకొనవచ్చును. బోల్సు కేవలము రెండు సాధ్య అసాధ్యములను చూచెను: అంగీకారమైన ఆచరణ, లేదా అభిప్రాయము మరియు అవసరత పరిధిలోపడును. ఎఫెసీయులకు 5:19 యొక్క సోలో అను పదము వాద్య సంగీతము యొక్క వాడకమును ఆజ్ఞాపించినట్లయితే, అప్పుడు దానిని తప్పక ఉపయోగించవలెను. అది ఐచ్ఛికమునకు సంబంధించిన విషయము కాదు. వాద్యము అవసరత మరియు అభిప్రాయము అను పరిధిలో పడినట్లయితే, అతడు ఈలాగు చెప్పెను. అప్పుడు అది అభ్యంతరకరమైయున్నది (1 కొరింథీయులకు 8:13 చూడు). గనుక అది పాపమైయున్నది. అట్లు ఉపయోగించుట వలన వచ్చిన విభజన యొక్క ఫలితమునకు ఉపయోగించు వారు బాధ్యులైయున్నారు. ఆక్షేపించువారు కాదు గానీ, దానిని ప్రవేశపెట్టిన వారు అనైక్యతను కలుగజేయుచున్నారు. జె. డబ్ల్యూ. మెక్‌గార్వే సహకారము అను వాదనకును సుమారు వంద సంవత్సరములకు ముందు సమాధానము చెప్పెను.[11]

దేవుని వాక్యముతో సమానముగా నెంచబడిన మౌనముగానున్న అంశములలో ఎక్కడైతే స్వేచ్ఛగా అభిప్రాయములు వ్యక్తపరచబడునో అక్కడ ఐక్యత వుండదు అని బోల్సు నొక్కి చెప్పెను. ఈ వాదనను సమర్థించుటకు, ఆయన సుపరిచితమైన లేఖన భాగములను పేర్కొనెను. ద్వితీయోపదేశ కాండము 12:32; సామెతలు 16:25; మత్తయి 15:1–9. చాలాకాలము క్రితము, యిర్మీయా ఈలాగు వ్రాసెను, "యెహోవా, తమ మార్గము నేర్పరచుకొనుట నరుల వశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తన యందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు నేనెరుగుదును" (యిర్మీయా 10:23).

హెచ్‌లియో బోల్సు ఈలాగున ప్రకటించెను, "అభిప్రాయములు మానవులు కలిగియుండవచ్చును; అభిప్రాయములు, మానవులు కలిగియుందురు; ఈ అభిప్రాయములలో ఏమి జరుగబడును? అవి 'మౌనము యొక్క పరిధికి' చెందినవైయుంటుండగా, వాటిని మౌనముగానే వుండనిద్దాము."[12]

సూచనలు

[1]John Boggs, "City Items," *Northwestern Christian Magazine* (December 1855): 191. [2]Alexander Campbell, "Instrumental Music," *The Millennial Harbinger* 22, 4th ser., 1 (October 1851): 582. [3]J. W. McGarvey, "A Little Further Along," *Apostolic Times* (April 1869): 13. [4]Editor's note, in Hiram Christopher, "Instrumental Music in Churches of Christ," *Lard's Quarterly* (October 1867): 368. [5]Robert Richardson, "Expediency," *Christian Standard* (1868): 409. [6]O. E. Payne, *Instrumental Music Is Scriptural* (Cincinnati: Standard Publishing Co., 1920), 62. [7]Tolbert Fanning, "The Church of Christ, No 2," *Gospel Advocate* 2 (1856): 199. [8]Isaac Errett, "Church Music," *The Millennial Harbinger* 35, 4th ser., 3 (October 1861): 559. [9]J. W. McGarvey, "Instrumental Music in Churches," *The Millennial Harbinger* 35, 5th ser., 7 (November 1864): 510. [10]Ibid., 511-13.

[11]J. W. McGarvey, "Bro. Hayden on Expediency and Progress," *The Millennial Harbinger* 39 (April 1868): 213-16. [12]H. Leo Boles, "The Way of Unity Between 'Christian Church' and Churches of Christ," *Gospel Advocate* 81 (8 June 1939): 533; Alexander Campbell, "Opinionism," *The Millennial Harbinger* 1, new ser., 10 (October 1837): 439-42.

## తరచుగా అడుగబడు ప్రశ్నలు

**ప్ర:** ఆది సంఘము వాద్య సంగీతము ఉపయోగించలేదని ఎట్లు మనము యెరుగుదుము?

**జ:** చరిత్రకారులు సార్వత్రికముగా ఆది సంఘములోని ఆరాధనలో వాద్య సంగీతమును ఉపయోగించలేదని అంగీకరించిరి. అయితే అనేక కారణముల కొరకై అనేక వివరణలు యియ్యబడెను. హెచ్. యమ్. బెస్ట్ మరియు డి. హట్టర్ ఈలాగు గమనించిరి. క్రీ.శ. 70 సంవత్సరములో దేవాలయము నాశనము చేయబడిన తరువాత యూదులు ఎంత మాత్రమును వాద్య పరికరములను ఉపయోగించలేదు.[1] కొందరు, ఎటువంటి ఆధారము లేకుండ, ఈలాగు ఆలోచన చేసిరి, ఇది క్రైస్తవుల ఆరాధనపై ప్రభావము చూపియుండవచ్చును. బెస్ట్ మరియు హట్టర్ ఈలాగు వివరించిరి.

> ... సంఘము సంగీతమును ఉపయోగించుమని ఆజ్ఞాపించబడెను; ఒకనినొకడు కీర్తనలతోను, పాటలతోను మరియు ఆత్మసంబంధమైన పాటలతోను బోధించుకొనవలెను. వాద్య సంగీతమునకు లేదా నాట్యమునకు సంబంధించిన మినహాయింపులు వున్నట్లయితే, విశదీకరించ వలసిన అవసరతలేదు, కొందరు ఉపయోగించుచున్నట్లుగా, గ్రీకు సంబంధమైన కర్మకాండలయందు ఉపయోగించుచున్నట్లుగా, లేదా ఆ కారణముచే, ఇప్పటి శత్రు యూదా జనాంగము యొక్క ఆరాధనలో, అవి తప్పుయియున్నవి. ఒక్క విషయములో, ఆది సంఘము కొద్దికాలము వున్నది, ఇండ్లలో, ఓడలలో, సముద్రపు ఒడ్డున మరియు కూడలిలో తాత్కాలికముగా నుండెను. అది తరచుగా నాశనము చేయువారి నుండి దాగియుండెడిది. అది దేనికిని సహాయమును కలిగియుండెడిది కాదు, వారి యొక్క ఆరాధనలో అత్యంత సాధారణమైన సంగీత పరికరములు మరియు క్రియలకు కూడా సంబంధం ఉండెడిది కాదు. ఎందరు క్రైస్తవులు వాద్య పరికరములను ఉపయోగించలేదో అను దానికి వివరణ కేవలము ఊహాజనితమైనదైయున్నది. అయినప్పటికి ఇది ఆరాధనలో ఆది క్రైస్తవులు వాద్యమును ఉపయోగించలేదని తెలియజేయుచున్నది.[2]

ఆది క్రైస్తవులు తమ ఆరాధనలో వాద్య సహకారము లేకుండానే పాడెడివారు. "పాటలు పాడబడెడివి, వాద్య సహకారము లేకుండ, గాత్రమొక్కటే పాడెడిది మరియు వాద్య పరికరములు లేని సంగీత గానములు."[3]

ఎవరెట్ ఫర్గూసన్, ఆది సంఘము యొక్క సంగీతమునకు సంబంధించి విమర్శలో ఈలాగు వ్రాసెను.

> క్రైస్తవ ఆరాధనలకు సంబంధించిన తొలి ఆధారములు పాడుటను ప్రస్తావించెను, కానీ వాద్యముల విషయములో మౌనముగా నుండెను. నాల్గవ శతాబ్దములో, కొందరు రచయితలు క్రైస్తవుల మధ్య వాద్యములను ఉపయోగించని వారి యొక్క వ్యత్యాసమును మరియు యూదా దేవాలయము మరియు అన్యుల బలుల యందు వారియొక్క ప్రభావమును వ్రాసెను. థియోడరెట్ మరియు నికేట్ దేవుని ప్రజల యొక్క బాల్యదశకు వాద్య సంగీతము చెందినదని మరియు క్రొత్త నిబంధనలో నిషేధించబడినదైన, బలులు, సున్నతి, మరియు సబ్బాతు అనునవి పాత నిబంధనను ఆచరించు వారి మధ్యను వుండెనని వివరించెను, అయితే దేవుని ఆలోచనలను పైకి ఎత్తుటకు మరియు వాంఛలను తీసివేసికొనుటకు వాద్య సహకారము లేని పాటలు ప్రయోజనకరము.[4]

సంగీతమునకు చెందిన ఆక్స్ఫర్డు ఎన్సైకిలోఫీడియా తరచుగా, దానికి ముందు అనేక సంపుటలలో, ఈలాగు తెలియజేసెను. ఆది క్రైస్తవులు వాద్య పరికరములను ఉపయోగించలేదు. 1983 సంపుటి ఈలాగు పేర్కొనెను,

> ఆది క్రైస్తవులు యూదులైయున్నారు గనుక, సమాజ మందిర ఆరాధనల నుండి నేరుగా వారి యొక్క స్థానిక సంఘములలో ఆ సంగీతమును అలవరచుకొనుట ఆశ్చర్యము కాదు, ప్రత్యేకించి ఎటువంటి సహకారము లేని కీర్తనలు మరియు పద్యములు.[5]

అనేక సందర్భములలో, క్రైస్తవులు యూదుల యొక్క మత సాంప్రదాయములు మరియు పద్ధతులను నకలు తీసుకొనుట కంటే దేవాలయము యొక్క ఆచరణను స్పష్టముగా తిరస్కరించిరి. పౌలు యూదుల యొక్క ఆచరణలకు సంబంధించి ఖండించెను. "కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ అమావాస్య విశ్రాంతి దినము అనువాటి విషయములోనైనను, మీకు తీర్పు తీర్చునెవనికిని అవకాశమియ్యకుడి" (కొలొస్సయులకు 2:16).

వాద్య సహకారము గల పాటలు పాడుట, యేసు తన శిష్యులకు బోధించి మరియు భూమి యొక్క ప్రతి జనాంగము నందలి జనులలో క్రైస్తవ్యమును నాటుటకు వారిని పంపించిన అనేక సంవత్సరముల తరువాత ప్రారంభమాయెను. అయితే, కొన్ని శతాబ్దముల తరువాతి వరకు ఆర్గాను వాడుట ప్రారంభమవలేదు.

> ఆర్గాను చక్రవర్తి యొక్క ప్రాంగణము నుండి సంఘములోనికి మార్చబడినట్లుగా అనిపించుచున్నది. కానీ కేవలము పశ్చిమ దేశాలలో, ఏడవ మరియు ఎనిమిదవ శతాబ్దములలో ఇది సంభవించెనో చర్చనీయాంశమైయున్నది.[6]

చరిత్రకారుల యొక్క సాక్ష్యము ప్రభావవంతమైయున్నది. ఆది సంఘము సుమారు పది శతాబ్దముల వరకు ఆరాధనలో వాద్యపరికరములను ఉపయోగించలేదు. ఇదే సత్యము క్రొత్త నిబంధన రచనల నుండి స్పష్టమైయున్నది. అందుచేత, క్రైస్తవులకు ఆరాధనలో గాత్ర

సంగీతమును కొనసాగించుట సురక్షితమైయున్నది.

**ప్ర:** పునరుద్ధరణోధ్యమ నాయకులు ఆరాధనలో వాద్యపరికరములను ఉపయగించుటను గూర్చి ఏమి బోధించిరి?

**జ:** క్రొత్త నిబంధన యేసు యొక్క బోధనలను కలిగియున్నది. గనుక, అది ఆయన యొక్క అనుచరులకు ఏకైక మాదిరియై యున్నది. మరియు క్రీస్తు సంఘములో అది అట్టిదిగానే గుర్తించబడెను.

పునరుద్ధరణోధ్యమ గ్రంథకర్తయైన, అలెగ్జాండరు క్యాంబెల్ (1786–1866), ఆరాధాన నాట్యము మరియు వాద్య పరికరములను ఉపయగించుటకు సంబంధించిన ప్రశ్నలకు లిఖిత పూర్వకమైన ప్రత్యుత్తరమును యిచ్చెను:

> ... క్రొత్త నిబంధన కాలంలో, మనము మతపరమైన నాట్యమును గూర్చి చదువము. ఎటువంటి మతపరమైన వీణెలు, డప్పులు మరియు బూరలను గూర్చి చదువము. క్రొత్త నిబంధనలోని అన్ని ఆజ్ఞలు హెచ్చరికలలో, నాట్యము ఒక అంశముగా నేను కనుగొనలేదు. అయితే, పురాతన కాలమైన పితరులు మరియు యూదులలో ఉన్నట్టుగా ఆ కాలములో నాట్యము ఉండెను.[7]

క్రైస్తవ ఆరాధనలో వాద్య సంగీతమును పూర్తిగా ప్రక్కన పెట్టుటకు ఎంతవరకు క్యామ్‌బెల్ వెళ్ళెనే చూడుము.

Issac Errett (1796-1872), Alexander Campbellతో *The Millennial Harbinger* యొక్క సహసంపాదకులు, వాద్య సంగీతమును గూర్చి సుదీర్ఘమైన వ్యాసమును వ్రాసెను. ఈయన ఈలాగు చెప్పెను,

> ... ఈ సంస్కరణ గత ఉద్యమములవంటిదే, క్వయర్‌గా పాటలు పాడుటను మరియు వాద్య సంగీతమును ఉపయోగించుటకు ఈ ఉద్యమము అనుకూలమైనది కాదు. ...
>
> ... క్రీస్తు సంఘము ఆయన ప్రజలందరి యొక్క గృహమైయుంటుడగా, పరదేశులు, సిద్ధియోనులు, దాసులు మరియు స్వతంత్రులు, "క్రీస్తు యేసునందు ఒక్కటైయున్నారు; మరియు గొప్ప జన సమూహమైయున్న క్రైస్తవులందరు కేవలము ఆరాధనలో వ్యక్తిగతముగా పాల్గొనుట ఏకైక భాగము. పాడుటైయున్నది గనుక, క్వయరు పాటలు మరియు వాద్య సంగీతము ఈ ఘనతలో మరియు పరిశుద్ధుల యొక్క హక్కుతో ఒక్క క్షణమైనను పాల్గొనుటకు ఎన్నడు అనుమతించబడలేదు.[9]

Moses E. Lard (1818-80) పండితుడు, ఆరాధనలో వాద్య సంగీతము సమర్ధనీయము అని చూపించుటకు సూత్రములను తెలియజేసెను. ఆయన ఈలగు తీర్మానించెను.

> ఇప్పుడు ... వాద్య సంగీతమును ఉపయోగించుటకు మన సంఘములోని కొన్నింటిలోనికి ప్రవేశపెట్టుటకు ఎటువంటి జవాబు యివ్వబడుతుంది? క్రొత్త నింధన యొక్క ప్రతి పుటనుండి నా చెవులోనికి ధ్వనించు జవాబు వద్దు క్రీస్తు ఎప్పుడైనను వాటిని నియమించెనా? అపొస్తలులు ఎప్పుడైనను వాటిని ఉపయోగించెనా? ఎప్పుడూ లేదు. ఎవరైతే, వాటిని ప్రవేశపెట్టుటకు ప్రయత్నింతురో నాకు ఎటువంటి వెలుగులో ప్రస్తుత దినములలోని క్రీస్తు సంఘములలోనికి ప్రవేశపెట్టుటను మనము దృష్టింతుము? నేను ఈలాగు జవాబు చెప్పుదును, క్రీస్తు అధికారమును అవమానపరచుట, మరియు పురాతన

కాలమునుండి వచ్చుచున్న పరిశుద్ధమైన మరియు సరళమైన ఆరాధనపై అగౌరవము మరియు అయోగ్యపరచువాడైయున్నాడు. మనము ఆయనను ఎటువంటి కాంతిలోను చూడరాదు, ఎటువంటి కాంతిలోను ఆయన చూడబడరాదు.[10]

ఆరాధనలో వాద్యముకు వ్యతిరేముగా వ్రాసిన మరొక ప్రఖ్యాతినొందిన పండితుడైన J. W. McGarvey (1829-1912) ఈలాగు వ్రాసెను,

ప్రస్తుత సంస్కరణ ఉద్యమ తొలి సంవత్సరములలో, ఆరాధనలో వాద్య సంగీతమును తిరస్కరించుటకు సంబంధించి పూర్తి ఏకగ్రీవాంగీకారము ఉండెను. అది, లేఖనానుసారము కాదని, క్రైస్తవ వ్యవస్థలో సమన్వయము చెందదని, మరియు అక్రమమునకు అధికమైయున్నదని ప్రకటించబడెను.

… బాధితుల యొక్క అర్పణలు, రక్తమును చిలకరించుట, ధూపము వేయుట, మరియు నిత్యము వెలుగుచుండు దీపములు యూదుల యొక్క ఆరాధనలో దేవునికి అంగీకారమైయున్నవి; కాని క్రైస్తవ ఆరాధనలో కాదు; మరియు అందుచేత వాద్య సంగీతము కూడ దేవునికి అంగీకారము కాదు.[11]

ఓవెన్ డి. ఆల్బ్రిచ్

---

సూచనలు

[1]H. M. Best and D. Huttar, "Music, Musical Instruments," *The Zondervan Pictorial Encyclopedia of the Bible,* ed. Merrill C. Tenney (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1975), 4:315. [2]Ibid., 319. [3]Homer Ulrich, *Americana Encyclopedia* (Danbury, Conn.: Grolier Press, 2000), 19:650. [4]Everett Ferguson, ed., "Music," *Encyclopedia of Early Christianity,* 2d ed. (New York: Garland Publishing, 1997), 2:789. Theodoret (A.D. 390-458), సిరియాలో ఉన్న సంఘము యొక్క నాయకుడు, ఆర్థడాక్సు సంఘము కొరకై ప్రశ్నలు మరియు జవాబులు వ్రాసెను. 107 ప్రశ్నకు జవాబులుగా, ఆయన ఈలాగు చెప్పెను, "పిల్లల స్థితికి చెందిన పాటలు పాడుట తేలికైన విషయము కాదు, కాని జీవము లేని వాద్యములతో పాడుట, నాట్యము చేయుట, మరియు చప్పట్లు కొట్టుట తేలికైనదై యున్నది." అందుచేత సంఘములలో పాటలుపాడుటనుండ అట్ట వాద్యములను ఉపయోగించుట మరియు పిల్లల స్థితికి చెందిన యితరమైనవి తీసివేయబడును. మరియు పాటలు పాడుట మిగిలి యుండెను. Niceta (క్రీ.శ. 335-414) తూర్పు యూరపునందు సంఘనాయకుడు, పాటలు పాడుటలోని వస్తువులపై "నిశ్శబ్దముగా పాడుట" యొక్క ఆలోచనను పేర్కొనెను. ఆయన ఈలాగు చెప్పెను, "గతంలో ఏమైతే చెప్పబడెనో వాటిని స్థిరపరచుకొనుటకు క్రొత్త నిబంధన వైపు తిరుగవలసిన సమయమై యున్నది … కేవలము భౌతిక క్రియలు మాత్రమే తిరస్కరించబడును, సున్నతి, సబ్బాతు, బలులు, ఆహార వ్యత్యాసములు వంటవి. అందచేత బూరలు, వీణెలు, తంబరలు మరయు సితారాఉ కూడ తిరస్కరించబడెను. ఈ శబ్దములకంటె శ్రేష్ఠమైనదైన మానవుల యొక్క నోటనుండి వచ్చు సంగీతమును యిప్పుడు మనము కలిగియున్నాము." [5]Anthony Pryer, "Church Music," *The New Oxford Companion to Music,* ed. Denis Arnold (East Kilbride, Scotland: Oxford Press, 1983), 1:388. [6]Ferguson, 789. [7]Alexander Campbell, "Dancing," *The Millennial Harbinger* 22, 4th ser., 1 (September 1851): 506. [8]Alexander Campbell, "Instrumental Music," *The Millennial Harbinger* 22, 4th ser., 1 (October 1851): 581-82. [9]Isaac Errett, "Church Music," *The Millennial Harbinger* 32, 4th ser., 3 (October 1861): 559. [10]Moses E. Lard, "Instrumental Music in Churches and Dancing," *Lard's Quarterly* 1 (March 1864): 331.

[11]J. W. McGarvey, "Instrumental Music in Churches," *The Millennial Harbinger* 35, 5th ser., 7 (November 1864): 510-11.